ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 333 | పేజీలు: 6 | వెల: రూ.3/- | శుక్రవారం 13 మార్చి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## గ్యాస్ సంక్షోభం...
# హోటళ్లు మూత

### బావర్చి.. ప్యారడైజ్ హోటల్ మూసివేత.. హాస్టళ్ల పరిస్థితి మరింత దారుణం

### బ్లాక్ విక్రయాలపై కఠిన చర్యలు తప్పవన్న అధికారులు




**హైదరాబాద్, మార్చి 12 (ప్రభాత ఉదయం)**

వంటగ్యాస్ కొరత హోటల్ పరిశ్రమను అతలాకుతలం చేస్తోంది. ఇక్కడ హాస్టళ్లో ఉంటూ చదువుకుంటున్న వారు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే దుర్భర పరిస్థితి నెలకొంది. అలాగే హోటల పరిశ్రమపై ఆధారపడ్డ నిరుద్యోగులు కూడా ఆందోళన చెందుతున్నారు. మహానగరంలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా నిలిచిపోయింది. వంటగ్యాస్ సిలిండర్ల సమస్య పరిష్కారానికి ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కె. శ్రీనివాస్ తెలిపారు. సిలిండర్లను అధిక ధరకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయిల్ కంపెనీలకు ఆదేశాలు జారీ చేశామని, ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. నెలకు ఒక సిలిండర్ బుకింగ్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పశ్చిమాసియా యుద్ధం పీజీ యజమానుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. ఓవైపు గ్యాస్ కొరతతో నగరంలోని పలు హోటళ్లను తాత్కాలికంగా మూసేస్తుంటే, మరోవైపు హాస్టళ్ల నిర్వహణపై యజమానులు మల్లగుల్లాలుపడుతున్నారు. కమర్షియల్ ఎల్పీజీ ..మిగతా 2లో



## హైదరాబాద్‌కు
# నెట్‌ఫ్లిక్స్

### హైటెక్ సిటీలో నెట్‌ఫ్లిక్స్ కార్యాలయాన్ని ప్రారంభించిన రేవంత్ రెడ్డి

### చిన్నప్పటి నుంచి నాకు సినిమాలంటే చాలా ఇష్టం

### నెట్‌ఫ్లిక్స్‌కు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని రేవంత్ హామీ

**హైదరాబాద్, మార్చి 12 (ప్రభాత ఉదయం)**

హైదరాబాద్‌ను గ్లోబల్ కంటెంట్ హబ్‌గా మార్చే దిశగా మరో భారీ అడుగు పడింది. ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ తన 'ఐలైన్ స్టూడియోస్' గ్లోబల్ విజువల్ ఎఫెక్ట్స్, వర్చువల్ ప్రొడక్షన్ హబ్‌ను హైటెక్ సిటీలో ప్రారంభించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల్యం నుంచే తనకు సినిమాలు అంటే ఇష్టం ఇష్టమన్నారు. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌కు వచ్చిందంటే హాలీవుడ్ నగరానికి వచ్చినట్లే అని సీఎం వ్యాఖ్యానించారు. నెట్‌ఫ్లిక్స్‌తో ..మిగతా 2లో

### హార్ముజ్ నుంచి సేఫ్‌గా ముంబై చేరుకున్న
# ముడిచమురు నౌక

### మధ్యప్రాచ్య ఉద్రిక్తతల నడుమ సౌదీ క్రూడ్ ఆయిల్‌తో భారత్ చేరిన నౌక

### పరిస్థితిని నిశితంగా గమనిస్తున్న భారత షిప్పింగ్ మంత్రిత్వ శాఖ



**న్యూఢిల్లీ, మార్చి 12 (ప్రభాత ఉదయం)**

మధ్యప్రాచ్యంలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, కీలకమైన హార్ముజ్ జలసంధి గుండా సౌదీ అరేబియా నుంచి ముడి చమురుతో బయలుదేరిన 'షెన్‌లాంగ్ సూయెజ్‌మాక్స్' నౌక సురక్షితంగా భారత్‌కు చేరుకుంది. లిబీరియా జెండాతో, ..మిగతా 2లో

## పార్టీ ఫిరాయింపుల కేసు..
# విచారణ ముగించిన సుప్రీం కోర్టు

### స్పీకర్ నిర్ణయంతో ఏకీభవించిన సుప్రీం

### తదుపరి విచారణ అవసరం లేదని వ్యాఖ్య



**న్యూఢిల్లీ, మార్చి 12 (ప్రభాత ఉదయం)**

తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు విచారణ ఎట్టకేలకు ముగిసింది. రాష్ట్ర రాజకీయాల్లో కొన్నిరోజులుగా తీవ్ర కలకలం రేపిన ఈ కేసు విచారణను గురువారం నాడు సుప్రీంకోర్టు ముగించింది. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణీత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని చెప్పినా.. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేటీఆర్, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ..మిగతా 2లో


## పరస్పరదాడులతో
# కొనసాగుతున్న ఉద్రిక్తతలు

### దుందుడుకు చర్యలు అంగీకరించం

### ప్రపంచానికి తేల్చిచెప్పిన ఇరాన్ నాయకత్వం

### రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి

### మరిన్ని దాడులు చేస్తామంటూ ట్రంప్ హెచ్చరికలు



**టెహ్రాన్, మార్చి 12 (ప్రభాత ఉదయం)**

ఇరాన్ వర్సెస్ ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య యుద్ధం 13వ రోజుకు చేరుకుంది. ఇజ్రాయెల్, అమెరికా దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై మిస్సైల్స్, డ్రోన్లతో దాడులు చేస్తున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 1300 మంది ఇరానీయులు చనిపోయినట్లు తెలుస్తోంది. ఇరాన్ కూడా ఏమాత్రం వెనక్కు తగ్గటం లేదు. రెండు దేశాలపై విరుచుకుపడుతోంది. అరబ్ దేశాలలోని అమెరికా ఎయిర్‌బేస్‌లపై దాడులు చేస్తోంది. యుద్ధం కారణంగా ..మిగతా 2లో



## ఫరూక్ అబ్దుల్లాపై
# హత్యాయత్నం

### తృటిలో తప్పించుకున్న మాజీ ముఖ్యమంత్రి

### తనది 20 ఏళ్ల పగ అన్న దుండగుడు

**జమ్ము, మార్చి 12 (ప్రభాత ఉదయం)**

జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లాపై హత్యాయత్నం జరిగింది. ఓ వివాహ వేడుకలో నిందితుడు ఆయనపై కాల్పులకు పాల్పడేందుకు ప్రయత్నించాడు. వెంటనే భద్రతా సిబ్బంది అప్రమత్తమవడంతో.. ఫరూక్ సురక్షితంగా బయటపడ్డారు. 20 ఏళ్లుగా తాను ఫరూక్‌ను చంపాలనుకుంటున్నానని నిందితుడు పోలీసులతో పేర్కొన్నాడు. బుధవారం జమ్మూ శివార్లలోని హోటల్‌లో జరిగిన ఓ వివాహ వేడుకకు ఫరూక్ అబ్దుల్లా హాజరయ్యారు. ఆయనతో పాటు జమ్మూకశ్మీర్ డిప్యూటీ సీఎం సురీందర్ ఛౌదరీ కూడా ఉన్నారు. ఈ క్రమంలో ఓ వ్యక్తి వెనక నుంచి ఫరూక్‌పై పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో తుపాకీతో కాల్చేందుకు ప్రయత్నించాడు. అక్కడ ..మిగతా 2లో



## రాష్ట్రంలో 15 నుంచి
# ఒంటిపూట బడులు

### ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పాఠశాలలు

**హైదరాబాద్, మార్చి 12 (ప్రభాత ఉదయం)**

పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఒంటి పూట బడులు ప్రారంభించాలని విద్యాశాఖ నిర్ణ యం తీసుకుంది. ఈ నెల 15 నుంచి రాష్ట్రంలో ఒంటిపూట బడులు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 24 వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయి. ఒంటిపూట బడులు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పాఠశాలలు కొనసాగనున్నాయి. అనంతరం వేసని ..మిగతా 2లో

# గ్యాస్ సంక్షోభం... హోటళ్లు మూత

**మొదటి పేజీ తరువాయి...**

సిలిండర్ల సరఫరా బుధవారం నుంచి నగరంలో దాదాపుగా ఆగిపోవడంతో హాస్టళ్ల నిర్వహణ కష్టంగా మారింది. గ్యాస్ వినియోగం ఎక్కువ అయ్యే దోసె, పూరీ, చపాతీ వంటకాలను తాత్కాలికంగా అన్ని హాస్టళ్లలో నిలిపివేసినట్లు సమాచారం. గ్యాస్ కొరత తీరేవరకు అన్నం, సాంబారు, కూరతో సాధారణ భోజనాన్ని మాత్రమే అందించగలమని ఐటీకారిడార్‌లోని హాస్టల్ అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం ప్రకటించారు. చికెన్, కోడిగుడ్డుకూర, వేపుళ్లు వంటి అదనపు వంటలను నిలుపుదలచేస్తున్నట్లు తెలిపారు. టీ, కాఫీ లాంటివాటిని అందించలేమని వెల్లడిస్తున్నారు. గ్రేటర్ పరిధిలో మూడు, నాలుగు రోజులుగా సిలిండర్ల బుకింగ్ కావడం లేదని ప్రజలు వాపోతున్నారు. సర్వర్ డౌన్‌తో బుకింగ్ కావడం లేదంటున్నారు. వాట్సాప్ ద్వారా బుక్ చేసుకునే అవకాశం ఉన్నా కావడం లేదంటున్నారు. ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని బావర్చి హోటల్‌ను బుధవారం మూసేశారు. గ్యాస్ సిలిండర్ల కొరత కారణంగానే మూసేసిన్నట్లుగా తెలిసింది. ప్రముఖ ప్యారడైజ్ హోటల్స్ అన్ని బ్రాంచీలలో టీ అమ్మకాలను నిలిపివేశారు. ఐటీసీ సంస్థ కూడా వివిధ ప్రాంతాల్లో గల సంస్థ హోటల్స్‌లో గ్యాస్ కొరత కారణంగా లంచ్, డిన్నర్ ఉండదని ప్రకటించింది. ఒకవేళ దొరికినా కొన్ని ప్రాంతాల్లో రూ. 4 వేలకు, మరికొన్ని ప్రాంతాల్లో రూ. 3,500కు విక్రయిస్తున్నారు. 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర సాధారణంగా రూ.2105ల వరకు ఉంది. బుధవారం నుంచి కమర్షియల్ సిలిండర్ల సరఫరా పూర్తిగా బంద్ అయింది. పాతబస్తీలోని పలు ప్రాంతాల్లో కూడా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరాను నిలిపివేశారు.




నగరంలోని పలు ప్రాంతాల్లో ఇదే తరహా పరిస్థితులు నెలకొన్నాయి. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా లేకపోవడం, మార్కెట్‌లో అధిక ధర ఉండడంతో కొనుగోలు చేయలేక పలు హోటల్స్ మూత పడుతున్నాయి. సిలిండర్ కొరతతో హోటల్స్ మూసేస్తున్నట్లు యజమానులు ప్రకటించారు. అవసరమైతే కట్టెల పొయ్యి మీద వంట చేస్తామని చెప్పారు. ఇక పలు ప్రాంతాల్లో టిఫిన్ సెంటర్‌లో కమర్షియల్ సిలిండర్ సరఫరా లేకపోవడంతో హోటల్ మూసివేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

టిఫిన్ సెంటర్ బందు చేసుకోవాల్సి వస్తదేమోనని ఆందోళన చెందారు. అఫ్జల్‌గంజ్, బేగంబజార్‌లో కొన్ని టిఫిన్ సెంటర్లలో గ్యాస్ లేకపోవడంతో మూసేస్తున్నారు. వేల రూపాయలు పెట్టి సిలిండర్ కొనుగోలు చేసి వ్యాపారం ఎలా చేస్తామని చిన్న హోటళ్లు, టిఫిన్ సెంటర్ల నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ కొరతతో పలు ప్రాంతాల్లో బిర్యానీ సెంటర్లు మూతపడ్డాయి. పలు ప్రాంతాల్లో వాణిజ్య అవసరాలకు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వినియోగిస్తున్నారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు దొరక్కపోవడంతో టీ షాపులు, బండి వ్యాపారులు, టిఫిన్ సెంటర్ల నిర్వహకులు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాడుతున్నారు. కొందరూ గృహ వినియోగదారులు 14కిలోల గ్యాస్ సిలిండర్‌ను రూ.1800ల వరకు అమ్ముతున్నారు. గ్యాస్ సిలిండర్ల కొరతతో హోటళ్లు మూతపడుతున్నాయి. గృహావసరాల సిలిండర్ల సరఫరా తగ్గింది. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అయితే రూ.5 భోజనానికి ఇబ్బంది ఉండదని జీహెచ్‌ఎంసీ వర్గాలు చెబుతున్నాయి. విద్యుత్‌తో నడిచే యంత్రాలతో భోజనం తయారు చేస్తున్న దృష్ట్యా గ్యాస్ కొరత ప్రభావం తయారీపై ఉండబోదని జీహెచ్‌ఎంసీ అధికారి ఒకరు తెలిపారు. సిలిండర్లకు ప్రత్యామ్నాయ మర్గాలను నిర్వాహకులు అన్వేషిస్తున్నారని అమీర్‌పేట హాస్టళ్ల అసోసియేషన్ అధ్యక్షుడు రాజారావు చెబుతున్నారు. బుధవారం అమీర్‌పేట ప్రాంతంలోని హాస్టల్ నిర్వాహకులు 120కుపైగా ఎలక్ట్రికల్ స్టౌలు కొనుగోలు చేసినట్లు సమాచారం. కొందరు కట్టెల పొయ్యి ఏర్పాటుచేసుకున్నారని దుర్గానగర్ హాస్టళ్ల అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్ చెప్పారు. గ్యాస్ కొరత నేపథ్యంలో హాస్టళ్ల యజమానులంతా ఒక్కటయ్యారు. నిర్వహణ విషయంలో తాత్కాలిక నిబంధనలు రూపొందించి అమలుచేస్తున్నారు. విద్యా, ఉద్యోగ అవకాశాల కోసం నగరానికి వచ్చిన యువతకు ఆశ్రయమిచ్చే పేయింగ్ గెస్ట్ హాస్టళ్ల నిర్వహణ ఇప్పుడు మరింత భారంగా మారింది. మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి కోర్సులు నేర్చుకోడానికి వచ్చే విద్యార్థుల సంఖ్య ఏడాదిగా బాగా తగ్గింది. దాంతో ప్రైవేటు హాస్టళ్ల వ్యాపారం మందకొండిగా నడుస్తోంది. గ్యాస్ కొరత మమ్మల్ని మరింత నష్టాల్లోకి నెడుతుంది. ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతున్నాం. హాస్టల్‌లో ఉంటున్నవారికి అన్నం, కూర, సాంబారైనా వడ్డించడానికి ప్రత్నిస్తున్నాం అంటున్నారు.



# హైదరాబాద్‌కు నెట్‌ఫ్లిక్స్

**మొదటి పేజీ తరువాయి...**

తన కల నిజం కాబోతోందని వ్యాఖ్యానించారు. నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ విస్తరణకు తమ ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఫోర్త్‌సిటీని నిర్మిస్తున్నామని.. నెట్‌ఫ్లిక్స్ విస్తరణకు కావాల్సిన భూమిని ఫ్యూచర్ సిటీలో ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ ఆఫీస్‌ను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమానికి పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి డి. శ్రీధర్‌బాబు, సినీనటుడు రానా దగ్గుబాటి, నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ సీఈఓ జెఫ్ షాపిరో, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. తనకు సినిమాలపైన ఆసక్తి ఉందని.. తన బాల్యం నుంచి ఇప్పటి వరకు చిత్రరంగంలో అనేక మార్పులు వచ్చాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. బాహుబలి, కల్కి, ఆర్‌ఆర్‌ఆర్, అరుంధతి వంటి అత్యున్నత సాంకేతికతతో కూడిన సినిమాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. చెన్నైలో ఉన్న తెలుగు సినిమా రంగాన్ని నందమూరి తారక రామారావు , అక్కినేని నాగేశ్వరరావు హైదరాబాద్‌కు తీసుకువచ్చారని గుర్తుచేశారు. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్ వచ్చిందంటే హాలీవుడ్ వచ్చినట్లేనని పేర్కొన్నారు. తమ దృష్టి హాలీవుడ్‌పైనేనని తాను గతంలోనే చెప్పానని ప్రస్తావించారు. ప్రపంచంలోని 500 పెద్ద కంపెనీలను తెలంగాణకు తీసుకురావడానికి తాము ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. తెలంగాణలో మీ పెట్టుబడికి పూర్తి రక్షణ ఉంటుందని.. తమ రాష్ట్రం అంటేనే వ్యాపారమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# పార్టీ ఫిరాయింపుల కేసు.. విచారణ ముగించిన సుప్రీం కోర్టు

**మొదటి పేజీ తరువాయి...**

గురువారం విచారణకు రాగా విచారణ కొనసాగించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్‌ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై సుదీర్ఘ విచారణ అనంతరం ఉన్నత న్యాయస్థానం తుది తీర్పు వెలువరించింది . ఈ కేసును జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించగా.. స్పీకర్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై తెలంగాణ స్పీకర్ ఇప్పటికే విచారణ జరిపి, తగిన నిర్ణయం తీసుకున్నారని ఆయన కోర్టుకు వివరించారు. దీంతో ఈ సమస్య సభాపతి కార్యాలయంలోనే ముగిసిందన్నారు. సింఘ్వీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. ఈ వ్యవహారంపై స్పీకర్ ఇప్పటికే తుది నిర్ణయం తీసుకున్నందున విచారణ కొనసాగించాల్సిన అవసరం లేదని భావించింది. దీంతో కోర్టు విచారణ ముగిసినట్లేనని వెల్లడించింది. స్పీకర్ ఆదేశాలను రెండు రోజుల్లో అధికారికంగా ప్రచురించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఆ తరువాత పిటిషనర్లకు కావాల్సిన డాక్యుమెంట్లను కూడా నాలుగు రోజుల్లో అందజేయాలని సూచించింది. దీంతో 10 మంది ఎమ్మెల్యేలకు సభాపతి క్లీన్ చిట్ ఇచ్చినట్లైంది. ఈ వ్యవహారంలో పదిమంది బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలకు ఊరట దక్కింది. అయితే పోరాడిన బిఆర్‌ఎస్‌కు మాత్రం న్యాయం దక్కలేదని ఆ పార్టీ నేతలు వ్యాఖ్యానించారు. స్పీకర్ తీర్పుపై బిఆర్‌ఎస్ తన నిరసన తెలియచేసింది. స్పీకర్ తీర్పును సవాల్ చేస్తామన్న బిజెపికి కూడా ఈ తీర్పుతో ఇక అవకాశం లేనట్లుగానే భావించాలి.

# రాష్ట్రంలో 15 నుంచి ఒంటిపూట బడులు

**మొదటి పేజీ తరువాయి...**

సెలవులు ప్రకటించనున్నారు. వేసని సెలవులు ముగిసిన అనంతరం జూన్ నెల నుంచి 2026-27 విద్యాసంవత్సరం ప్రారంభం కానుందని విద్యాశాఖ అధికారులు తెలిపారు. విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి : తెలుగు రాష్ట్రాల్లో భానుడు ఉగ్రరూపాన్ని దాల్చుతున్న విషయం తెలిసిందే. గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమేపీ పెరిగిపోతున్నాయి. మార్చి నెల రెండో వారం ఆరంభంలోనే ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలల పరిస్థితి ఏమిటనే ఆందోళనకు దారితీస్తోంది. దీంతో పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు ఒంటిపూట బడులు ప్రారంభించారు. ఈ వేసవికాంలో విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే తల్లిదండ్రులు పిల్లలు అనారోగ్యానికి గురికాకుండా చూసుకోవాలని అధికారులు సూచించారు.

# హార్మూజ్ నుంచి సేఫ్‌గా ముంబై చేరుకున్న ముడిచమురు నౌక

**మొదటి పేజీ తరువాయి...**

భారత కెప్టెన్ సారథ్యంలో ప్రయాణించిన ఈ ట్యాంకర్ బుధవారం ముంబై పోర్టుకు చేరినట్లు ముంబై పోర్ట్ ట్రస్ట్ వర్గాలు ధృవీకరించాయి. ఏఎన్‌ఐ వార్తా సంస్థ ఈ వివరాలను వెల్లడించింది.

సౌదీ అరేబియాలోని రాస్ తనూరా పోర్టు నుంచి మార్చి 1న బయలుదేరిన ఈ నౌక, ఇరాన్ అధికారుల అనుమతితో హార్మూజ్ జలసంధిని దాటింది. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య నెలకొన్న తీవ్రమైన ఘర్షణ వాతావరణం కారణంగా ఈ ప్రాంతంలో నౌకల రద్దీ గణనీయంగా పడిపోయింది. ఈ నేపథ్యంలో ఇరాన్ ఇటీవల హార్మూజ్ జలసంధిపై తన పట్టును మరింత బిగించింది.

ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ నేవీ కమాండర్ అలీరెజా తంగ్సిరి ఇటీవల చేసిన హెచ్చరిక అక్కడి పరిస్థితికి అద్దం పడుతోంది. "హార్మూజ్ జలసంధిలో సురక్షిత ప్రయాణం సాధ్యమా? ఇరాన్ హెచ్చరికలను పెడచెవిన పెట్టి వెళ్లాలనుకున్న ఎక్స్‌ప్రెస్ రోమ్, మయూరీ నారీ నౌకల సిబ్బందిని అడగండి. వాటిని మేము స్వాధీనం చేసుకున్నాం. ఇరాన్ అనుమతి లేకుండా ఏ నౌక ముందుకు వెళ్లలేదు" అని ఆయన ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు.

అమెరికా, ఇజ్రాయెల్ ప్రయోజనాలకు మద్దతు పలకని దేశాల నౌకలకు మాత్రమే జలసంధి గుండా సురక్షిత మార్గాన్ని కల్పిస్తామని ఇరాన్ అధికారిక మీడియా ప్రకటించింది. ఈ క్రమంలో భారత జెండా ఉన్న నౌకలకు ఇరాన్ సురక్షిత మార్గాన్ని అందిస్తోంది. ఇరాన్-ఒమన్ దేశాల మధ్య ఉన్న ఈ జలసంధి ప్రపంచంలోనే అత్యంత కీలకమైన సముద్ర మార్గాలలో ఒకటి. ప్రపంచ చమురు వినియోగంలో ఐదో వంతు, అంటే రోజుకు దాదాపు 2 కోట్ల బ్యారెళ్ల ముడి చమురు ఈ మార్గం గుండానే రవాణా అవుతుంది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత పోర్టులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ అప్రమత్తమైంది. ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్‌లో 28 భారత జెండా కలిగిన నౌకలు ఉన్నాయని, వాటిలో 677 మంది భారత సిబ్బందితో కూడిన 24 నౌకలు హార్మూజ్ జలసంధికి పశ్చిమాన, 101 మంది సిబ్బందితో ఉన్న 4 నౌకలు తూర్పున ఉన్నాయని తెలిపింది. ఫిబ్రవరి 28 నుంచి మంత్రిత్వ శాఖలో 24 గంటల కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి, రాయబార కార్యాలయాలు, షిప్ మేనేజర్లతో కలిసి పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు ప్రకటించింది. మధ్యప్రాచ్య సంక్షోభం తీవ్రమవుతున్న తరుణంలో, భారత ఇంధన భద్రతకు అవసరమైన ముడి చమురు దిగుమతులను నిరంతరాయంగా కొనసాగించడంలో ఈ నౌక విజయవంతమైన ప్రయాణం ఒక కీలక ముందడుగుగా విశ్లేషకులు భావిస్తున్నారు.

# పరస్పరదాడులతో కొనసాగుతున్న ఉద్రిక్తతలు

**మొదటి పేజీ తరువాయి...**

ప్రపంచ దేశాలు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయిల్, గ్యాస్ ఎరువుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. యుద్ధానికి ముగింపు పలకాలంటే తమ షరతులకు అంగీకరించాల్సిందేనని తేల్చి చెప్పారు. భవిష్యత్‌లోనూ తమ దేశంపై ఎవరూ దాడులు చేయకూడదని అన్నారు. తమ న్యాయపర హక్కులను ప్రపంచం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. పశ్చిమాసియాలో శాంతి, భద్రతలకు ఇరాన్ కట్టుబడి ఉందన్నారు. అయితే, ఇరాన్ భద్రతకు గ్యారెంటీ ఇస్తేనే యుద్ధం ఆపుతామని చెప్పారు. రష్యా అధ్యక్షుడు పుతిన్, పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌తో ఫోన్‌లో మాట్లాడినపుడు కూడా ఇదే విషయం చెప్పామని అన్నారు. ఈ క్రమంలో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు నానాటికీ పెరుగుతున్నాయి. ముఖ్యంగా అమెరికా, దాని మిత్ర దేశాల నౌకలపై ఇరాన్ దాడులు తీవ్రమవుతున్నాయి. తాజాగా ఇరాక్ ప్రాదేశిక జలాల్లో రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి జరిగింది. ఈ ఘటనలో ఓ భారతీయుడు మృతిచెందడం గమనార్హం.



పర్షియన్ గల్ఫ్‌లో ఇరాక్ తీరం సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దాడికి గురైన నౌకలను అమెరికాకు చెందిన సేఫ్‌సీ విష్ణు, గ్రీస్‌కు చెందిన జెఫిరోస్‌గా గుర్తించారు. సేఫ్‌సీ విష్ణు నౌక మార్షల్ ఐలాండ్స్ జెండాతో ఉండగా.. జెఫిరోస్‌పై మాల్టా జెండా ఉంది. ఈ నౌకలు తీరంలో చమురు సేకరిస్తుండగా పేలుడు పదార్థాలతో ఉన్న 'సూసైడ్ బోటు' వీటిని ఢీకొట్టినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీంతో భారీగా పేలుడు సంభవించి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో రెండు నౌకల్లో ఉన్న 38 మంది సిబ్బందిని రెస్క్యూ టీం సభ్యులు కాపాడారు. ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. మృతుడిని భారతీయుడిగా గుర్తించారు. అయితే, అతడి పూర్తి వివరాలు మాత్రం తెలియరాలేదు. ఈ దాడి తమ పనేనని ఇరాన్ (ఎసజీని) ప్రకటించింది. ఈ మేరకు తమ అధికారిక మీడియాలో వెల్లడించింది. ఫిబ్రవరి 28న పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి పర్షియన్ గల్ఫ్, హర్మూజ్ జలసంధి మార్గంలో ప్రయాణించే చమురు నౌకలపై దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. బుధవారం కూడా మూడు కమర్షియల్ నౌకలపై డ్రోన్ దాడులు జరిగాయి. వీటిల్లో ఓ నౌక థాయ్ జెండాతో భారత్‌కు వస్తుండగా.. యూఏఈ తీరంలో దాడి జరిగింది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబాకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రకారం.. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ అమెరికా డిమాండ్లకు ఒప్పుకోవా లని ట్రంప్ స్పష్టం చేశారు. న్యూక్లియర్ వెపన్స్ ప్రోగ్రామ్‌ను ఇరాన్ పూర్తిగా ఆపేయాలన్నారు. అలా జరగని పక్షంలో చావు తప్పదని హెచ్చరించారు. ఫిబ్రవరి 28వ తేదీ లాంటి దాడులు మరోసారి జరుగుతాయని చెప్పారు. ఇజ్రాయెల్ సాయంతో మొజ్తాబాను చంపేస్తామని తేల్చి చెప్పారు.

# ఫరూక్ అబ్దుల్లాపై హత్యాయత్నం

**మొదటి పేజీ తరువాయి...**

ఉన్నవారు వెంటనే అతడిని పట్టుకొని చితకబాదారు. దీనికి సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు కూడా తాజాగా వెలుగులోకి వచ్చాయి. నిందితుడు జమ్మూకి చెందిన 63 ఏళ్ల కమల్‌సింగ్ జమ్వాల్‌గా పోలీసులు గుర్తించారు. జమ్మూలో దుకాణాలు నడుపుతోన్న కమల్ విచారణ సమయంలో కీలక విషయాలు వెల్లడించాడు. గత 20 ఏళ్లుగా తాను ఫరూక్ అబ్దుల్లాను చంపాలనుకుంటున్నానని పేర్కొన్నాడు. ఇది తన వ్యక్తిగత అజెండాగా వెల్లడించాడు. కాల్పులకు ఉపయోగించిన తుపాకీకి లైసెన్స్ ఉన్నట్లు తెలిపాడు. ఘటన సమయంలో నిందితుడు మద్యం మత్తులో ఉన్నాడని పోలీసులు పేర్కొన్నారు. తుపాకీని స్వాధీనం చేసుకున్నామని, ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. తన తండ్రిపై జరిగిన హత్యాయత్నంపై జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా స్పందించారు. లోడ్ చేసిన తుపాకీతో తన తండ్రిని ఓ వ్యక్తి కాల్చేందుకు ప్రయత్నించాడని పేర్కొన్నారు. అయితే, భద్రతా సిబ్బంది అప్రమత్తతతో అది విఫలమైందన్నారు. ఫరూక్‌కు జెడ్ ప్లస్ భద్రత ఉ



న్న విషయాన్ని ఒమర్ ప్రస్తావించారు. ఇంత భద్రత ఉన్నా.. నిందితుడు అంత దగ్గరగా ఎలా రాగలిగాడని ప్రశ్నించారు. ఇక, భద్రతా వైఫల్యం కారణంగానే ఈ ఘటన చోటుచేసుకుందని ఉప ముఖ్యమంత్రి ఛౌదరి పేర్కొన్నారు.


# కోకాపేటలో అల్లు సినిమాస్ మల్టీప్లెక్స్

## లాంఛనంగా ప్రారంభించిన సీఎం రేవంత్

### హాజరైన సినీ, రాజకీయ దిగ్గజనేతలు

**హైదరాబాద్, మార్చి 12 (ప్రభాత ఉదయం)**

కోకాపేటలోని 'అల్లు సినిమాస్' మల్టీప్లెక్స్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ముఖ్యమంత్రికి నటుడు అల్లు అర్జున్ స్వాగతం పలికారు. మల్టీప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన అల్లు రామలింగయ్య విగ్రహానికి సీఎం రేవంత్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నివాళులర్పించారు. 'అల్లు సినిమాస్'లోని ఏర్పాట్లను అల్లు అరవింద్, అల్లు అర్జున్ వివరించారు. అనంతరం డాల్బీ స్క్రీన్‌లో ప్రదర్శించిన పలు ప్రచార చిత్రాలను వీక్షించారు. ఈ ఈవెంట్‌లో దర్శకులు రాఘవేంద్రరావు, బోయపాటి శ్రీను, క్రిష్, నందినిరెడ్డి, పలువురు నిర్మాతలు, నటీనటులు పాల్గొన్నారు. 'అల్లు సినిమాస్'లో నాలుగు స్క్రీన్లు ఉండగా.. స్క్రీన్-1లో డాల్బీ విజన్ సౌలభ్యం ఉంది. ఇది ఆసియాలోనే అతి పెద్దదిగా 75 అడుగులు ఉంటుంది. ఉగాది సందర్భంగా ఈ మల్టీప్లెక్స్‌లో సినిమాలు ప్రదర్శన ప్రారంభం కానుంది. శుక్రవారం నుంచి 'బుక్ మై షో' వేదికగా బుకింగ్స్ ఓపెన్ కానున్నాయి. 'ధురంధర్: ది రివెంజ్' మూవీ ప్రీమియర్స్‌తో ప్రేక్షకులకు అనుమతి ఇచ్చే అవకాశం ఉంది. అంతకుముందు గురువారం సాయంత్రం ఈ వేడుక సినీ, రాజకీయ నాయకుల సమక్షంలో గ్రాండ్ గా జరిగింది.



# వంటగ్యాస్‌కు కొరత లేదు.. ప్యానిక్‌తో క్యూ లైన్లు





చింతల్ మెట్ అగ్నిధ్వజ్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వద్ద క్యూ కట్టిన వినియోగ దారులు

**బుద్వేల్, మార్చి 12 (ప్రభాత ఉదయం)**

కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ల కొరత ఏర్పడడంతో వంట గ్యాస్ కు కూడా ఇబ్బందులు ఉంటాయోమనని వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీల వద్ద గురువారం క్యూలు కట్టారు. వాస్తవానికి వంట గ్యాస్ కు కొరత లేనప్పటికి వినియోగదారులలో గ్యాస్ కొరత ఉండబోతుందేమోనని భయం పట్టుకుంది. ఈ నేపథ్యంలో గురువారం చింతల్మెట్ లోని అగ్నిధ్వజ్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ వద్ద వినియోగదారులు క్యూ లైన్ కట్టారు.

**ఇదీ పరిస్థితి :**

ఇరాన్ - ఇజ్రాయేల్ యుద్ధం కారణంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడానికి గ్యాస్ ఏజెన్సీల ద్వారా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా సాధ్యమైనంత వరకు నిలిపి వేశారు. వంట గ్యాస్ కు సంబందించి రోజుకు ఒక ఏజెన్సీకి 440 సిలిండర్లు ఇస్తుండగా, ప్రస్తుతం దాని సంఖ్య 360 కు తగ్గించారు. అయినా వినియోగదారులకు ఎలాంటి సమస్యలు ఉండవు, సింగిల్ సిలిండర్ ఉన్న వారు 21 రోజులకు, డబుల్ సిలిండర్ ఉన్న వారు 30 రోజులకు గ్యాస్ బుక్ చేసుకోవాలి. గ్యాస్ కొరత ఉంటుందని భయంతో వినియోగదారులు ఎక్కువ సంఖ్యలో బుక్ చేసుకుంటుండటంతో రెండు మూడు రోజులుగా సర్వర్ లో సమస్య ఏర్ప డింది.

**వంట గ్యాస్ ను సకాలంలోనే సరఫరా చేస్తాం: ఏజెన్సీలు**

వంట గ్యాస్ ను వినియోగదారులకు సకాలంలోనే సరఫరా చేస్తామని గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు తమ వద్దకు వస్తున్న వినియోగదారులకు చెబుతున్నారు. ఎలాంటి కలత చెంద వద్దని సూచిస్తున్నారు. ఇదే విషయమై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకుల తో సమావేశం ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారని తెలిపారు.



## ఘనంగా ఎస్.వెంకటేష్ దంపతుల పెండ్లిరోజు వేడుకలు

**రాజేంద్రనగర్,మార్చి12(ప్రభాత ఉదయం)**

కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్--- దంపతుల పెండ్లి రోజు వేడుకలు బాబుల్ రెడ్డినగర్ లోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు.బీఆర్ఎస్ నాయకులు,కుటుంబ సభ్యులు,చిన్నపిల్లలతో కలిసి కేక్ కట్ చేశారు.బీఆర్ఎస్ పార్టీ అభిమానులు,కార్యకర్తలు,దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు.




విద్యార్థులకు పరీక్షా ప్యాడ్, పెన్, పెన్సిల్, స్కేల్ ను బహుకరిస్తున్న ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సుల్తాన్ అమరేందర్

## విద్యార్థులు పరీక్షలంటే భయపడవద్దు : డాక్టర్ అమరేందర్

**బుద్వేల్, మార్చి 12 (ప్రభాత ఉదయం)**

విద్యార్థులు పరీక్షల పై నెలకొన్న భయాన్ని వీడాలని, అప్పుడే తాము అనుకున్న లక్ష్యాలను సాదించగలుగుతారని ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సుల్తాన్ అమరేందర్ అన్నారు. రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం 10వ తరగతి పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పరీక్షల సమయంలో తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పూర్ణిమ ఫర్టిలైజర్స్ కు చెందిన శ్రీరామ్ రాము విద్యార్థులకు ప్యాడ్, స్కేల్, పెన్సిల్, పెన్ లను బహుకరించారు. రాజేంద్రనగర్ ఎంఈఓ శంకర్ రాథోడ్ మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాదించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రావు మాట్లాడుతూ, పరీక్షల సమయంలో సెల్ఫోన్లకు, టీవీ లకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో భారతీయ ఫౌండేషన్ సభ్యులు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ఈ నెల 14వ తేదీ నుంచి జరుగనున్న 10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### ఎం ఈ ఓ శంకర్ రాథోడ్



**బుద్వేల్, మార్చి 12 (ప్రభాత ఉదయం)**

ఈ నెల 14 నుంచి ఏప్రిల్ 16వ తేదీ వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహించనున్నట్లు రాజేంద్రనగర్ మండల విధ్యాధికారి శంకర్ రాథోడ్ తెలిపారు. అందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. మండలంలోని 22 పరీక్షా కోంద్రాలలో 5,080 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. వారిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 924 మంది, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు 4,156 మంది విద్యార్థులున్నారన్నారు. పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి మద్యాహ్నం 12:30 గంటల వరకు ఉంటాయన్నారు. అరగంట ముందుగానే విద్యార్థులు పరీక్షా కేంద్రం వద్దకు చేరుకోవడం మంచిదన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి తప్పని సరిగా తమ హాల్ టికెట్లు తీసుకొని రావాలన్నారు. మొబైల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దన్నారు.

**అనుమతి లేని పాఠశాలలో విద్యార్థులను చేర్చించవద్దు -**

రాజేంద్రనగర్ మండలంలో ఏర్పాటు చేసిన రెజోనెన్స్ స్కూల్, శ్రీ విధ్య స్కూల్, షైన్ ఇస్లామిక్ స్కూల్, ఇన్సైట్ ఇంటర్నేషనల్ స్కూల్ లకు అనుమతులు లేవని ఎంఈఓ శంకర్ రాథోడ్ తెలిపారు. అనుమతి లేని పాఠశాలలో విద్యార్థులను చేర్పి తల్లిదండ్రులు మోసపోవద్దన్నారు. ఇవే కాకుండ ఎక్కడైన అనుమతులు లేని పాఠశాలలు ఉన్నట్లయితే తమకు విర్యాదు చేయాలన్నారు.



శివరాంపల్లి సమీపంలో గంజాయి కలిగి ఉన్న వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు

## వేర్వేరు ప్రాంతాల్లో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తుల అరెస్ట్

**బుద్వేల్, మార్చి 12 (ప్రభాత ఉదయం) :**

చాపకింద నీరులా విస్తరిస్తున్న గంజాయి మహమ్మారి విక్రయం రాజేంద్రనగర్ లో అదుపు జరగడం లేదు. రోజు ఓచోట గంజాయి విక్రయిస్తూ ఎంతో మంది నిందితులు పట్టుబడుతున్నారు. అడ్డూ అదుపు లేకుండా విక్రయాలు జరుగుతుండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. తాజాగా అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు గంజాయిని పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు పివి నరసింహారావు పిల్లర్ నెంబర్ 254 వద్ద ఇద్దరు వ్యక్తులు ఎండు గంజాయిని విక్రయిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి మఫ్టీలో చేరుకున్నారు. మహారాష్ట్రకు చెందిన షేక్ షోయబ్ (22) మహమ్మద్ నదీమ్ (19) లు గంజాయి విపరీస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. మహారాష్ట్రలో షేక్ అల్టు, ఒబైద్ లాల, షేక్ ఆర్సలాన్, యూసుఫ్, అమీర్, సోహెల్, షేరా ల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి నగరం లో ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు ఎస్సై జయరాజ్ తెలిపారు. పై ఆరు మంది వ్యక్తులు పరారీలో ఉండగా ఇద్దరిని అరెస్ట్ చేశారు. గంజాయిని తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని, 1.743 గ్రాముల గంజాయిని, రెండు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎన్ డి పి ఎస్ ఆక్ట్ కింద కేసు నమోదు చేసి ఇద్దరు నిందతులను రిమాండ్ కు తరలించినట్లు చెప్పారు.

**శివరాంపల్లి వద్ద 400 గ్రాముల గంజాయి స్వాధీనం...**

శివరాంపల్లి నేషనల్ పోలీస్ అకాడమీ ముందు ఈ రోజు ఉదయం గంజాయి విక్రయిస్తున్న తరుణ్ శర్మను టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తరుణ్ శర్మ నుంచి 400 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తరుణ్ శర్మను మైలార్ దేవ్ పల్లి పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## పేదలు దుర్గంధ పూరితమైన వాతావరణంలోనే నివాసం ఉండాలా?

### టీడీపీ నేత ఉస్కెమూరి విజయ్ కుమార్ ప్రశ్న

### లక్ష్మీగూడ రాజీవ్ గృహ కల్ప ప్రజల బాధలు అధికారులకు పట్టవా ... ఉస్కెమూరి విజయ్

**కుమార్ బుద్వేల్, మార్చి 12 (ప్రభాత ఉదయం)**

లక్ష్మీగూడ రాజీవ్ గృహ కల్ప (వైట్ బిల్డింగ్స్) లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అధికారులకు పట్టవా...? అని టీడీపీ నేత ఉస్కెమూరి విజయ్ కుమార్ ప్రశ్నిం చారు. గురువారం ఆయన లక్ష్మీగూడ రాజీవ్ గృహకల్ప లో పర్యటించారు. రాజీవ్ గృహకల్ప లోని బ్లాక్ 15,16,18 లలో పరిస్థితులు అత్యంత అధ్వాన్న స్థితికి చేరుకున్నాయన్నారు. సరైన సౌకర్యాలు లేవన్నారు. మురుగునీటి మధ్య, దుర్వాసన లోనే వారు నివాసం ఉంటున్నారన్నారు. అత్తాపూర్ సర్కిల్ అధికారులు, మైలార్దేవుపల్లి జలమండలి అధికారులు లక్ష్మీగూడ రాజీవ్ గృహ కల్ప లో పర్యటించి ఇక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. కోట్లాది రూపాయలతో పనులు చేస్తున్నామం టున్నారు... పేదలు నివసించే రాజీవ్ గృహ కల్ప లాంటి ప్రాంతాలలో పనులు ఎందుకు చేయడం లేదని విజయ్ కుమార్ ప్రశ్నించారు. ఇప్పటికైన అధికారులు స్పందించి కాలనీలో పర్యటించి ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.



లక్ష్మీగూడ రాజీవ్ గృహ కల్ప వద్ద దుర్గంధ పూరితమైన వాతావరణాన్ని చూపుతున్న టీడీపీ నాయకులు ఉస్కెమూరి విజయ్ కుమార్



ముస్లిం మహిళలకు ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొన్న ఎ సదాలక్ష్మి

## మైలార్దేవుపల్లిలో ముస్లిం మహిళల కోసం మహిళా ఇఫ్తార్

**బుద్వేల్, మార్చి 12 (ప్రభాత ఉదయం)**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ సదాలక్ష్మి ఆధ్వర్యంలో మైలార్దేవుపల్లి ఉడంగడ్డ లో గురువారం సాయంత్రం ముస్లిం మహిళలకు రంజాన్ సందర్భంగా మహిళా ఇఫ్తార్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గడిచిన 22 సంవత్సరాలుగా మైలార్దేవుపల్లి లో రంజాన్ మాసంలో ముస్లిం మహిళలకు మహిళా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తు వస్తున్నానన్నారు. అన్ని మతాలను గౌరవించడం భారతదేశంలో గొప్ప విధానమని, ఆ విధానాన్ని ప్రజలకు చాటి చెప్పాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నానన్నారు. ప్రతి సంవత్సరం మైలార్దేవుపల్లి పరిసర ప్రాంతాలకు చెందిన ముస్లీం మహిళలు మహిళా ఇఫ్తార్ లో పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారన్నారు.




ఇఫ్తార్ విందు లో మాట్లాడుతున్న సదాలక్ష్మి

# పీజీ, పీహెచ్ విద్యార్థుల స్టైఫండ్ పెంచాలి

## వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థుల ఆమరణ నిరాహార దీక్షలు

**బుద్వేల్, మార్చి 12 (ప్రభాత ఉదయం)**

పీజీ, పీహెచ్ డీ విద్యార్థులకు స్టైఫండ్ పెంచాలని, విశ్వవిద్యాలయం సమగ్ర అభివృద్ధి కోసం రూ.500 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పీజీ, పీహెచ్ డీ విద్యార్థులు గురువారం నుంచి రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల గేటు ముందు ఆమరణ నిరాహార ధీక్ష కు కూర్చున్నారు. పీజీ, పీహెచ్ విద్యార్థులు రాజ్ కుమార్, మనోజ్ గౌడ్, లోకేశ్, మౌనిక, సౌజన్యలు దీక్షలు చేపట్టారు. వారికి మద్దతుగా విశ్వవిద్యాలయంలో పీజీ, పీహెచ్ డీ చేస్తున్న 230 మంది విద్యార్థులు బైఠాయించారు. తమ డిమాండ్లు పరిష్కరించే వరకు దీక్షలు కొనసాగిస్తునే ఉంటామని హెచ్చరించారు. అనేక పోరాటాల ఫలితంగా 20 నెలల పాటు పీజీ విద్యార్థులకు నెలకు ఇచ్చే రూ.5వేలను 24 నెలల పాటు రూ.12వేల చొప్పున పెంచుతామని వ్యవసాయ విశ్వవిద్యాలయం సర్క్యులర్ జారీ




స్టైఫండ్ పెంచాలని రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆవరణలో ఆమరణ నిరాహార దీక్షలు చేస్తున్న పీజీ, పీహెచ్ డీ విద్యార్థులు

చేసిందన్నారు. అదే విధంగా 30 నెలల పాటు పీహెచ్ డీ విద్యార్థులకు నెలకు ఇస్తున్న రూ. 7వేలను 36 నెలలకు రూ.15వేలు ఇసా బిబిమన్నారన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం జారీ చేసిన సర్క్యులర్ కు ఆమోదం తెలుపుతు ప్రభుత్వం అనుమతులు ఇస్తే వర్శిటీ స్వంత నిధులలో నుంచి పెంచిన స్టైఫండ్ ఇవ్వడానికి వర్శిటీ ఉన్నతాధికారులు అంగీకరిస్తున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి వ్యవసాయ విశ్వవిద్యాలయం ఇచ్చిన సర్క్యులర్ కు ఓకే చెబుతు నిర్ణయం తీసుకోవాలన్నారు.

**వర్సిటీ సమగ్ర అభివృద్ధి కోసం రూ. 500 కోట్లు కేటాయించాలి : రాజ్ కుమార్**

రాష్ట్ర రైతాంగానికి అనేక మేలైన విత్తనాలు కనుగొంటున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం సమగ్ర అభివృ దికి, వ్యవసాయ విద్యనభ్యసించే విద్యార్థులు ఉండటానికి హాస్టల్ నిర్మాణానికి, మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం వర్శిటీకి రూ.500 కోట్లు కేటాయించాలని విద్యార్థి నాయకులు రాజ్ కుమార్ డిమాం డ్ చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ప్రభుత్వం అధిక నిధులు మంజూరు చేయడం సం తోషకరమని, అదే సమయంలో రాష్ట్ర సమగ్రాభివృద్ధి. రైతాంగం సంక్షేమం కోసం పాటుపడుతున్న వ్యవసాయ విశ్వవిద్యాలయానికి నిధులు ఎందుకు మంజూరు చేయడం లేదన్నారు.

## ప్రజా ప్రతినిధులు,అధికారులు కలిసి పనిచేస్తే

# పేదల అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

## రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

**రంగారెడ్డి జిల్లా,మార్చి12(ప్రభాత ఉదయం)**

ప్రజా ప్రతినిధులు,అధికారులు కలిసి పనిచేస్తే పేదల అభివృద్ధి,సంక్షేమం సాధ్యమవుతుందని రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అన్నారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లకు,కౌన్సిలర్లకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నూతనంగా ఎన్నికైన స్థానిక ప్రజాప్రతినిధులపై అనేక బాధ్యతలు ఉన్నాయని, ప్రజలతో మమేకమై పనులు చేసినప్పుడే ప్రజల మన్ననలను పొందుతారని అన్నారు.మున్సిపల్ పట్టణాలలో ప్రజలు అనేక సమస్యలతో ఉంటారని, వారి సమస్యలను తెలుసుకొని వాటిని తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని,ముఖ్యంగా విద్యతోనే మార్పు వస్తుందని ప్రతి ఒక్కరు చదువుకునేలా చూడాలని,మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్లు పారిశుధ్యం పై దృష్టి సారించాలని,మున్సిపాలిటీలను సవ్యంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని,వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య లేకుండా ప్రణాళిక రూపొందించాలని,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహించే కార్యక్రమాలపై దృష్టి సారించాలని అన్నారు.రాజకీయాలకతీతంగా ప్రజాప్రతినిధులు,అధికారులందరూ కలిసి పనిచేసి అభివృద్ధి, సంక్షేమాన్ని సాధించాలని కలిసికట్టుగా పనిచేస్తే ఇది సాధ్యమవుతుందని తెలిపారు. అభివృద్ధితో పాటు,రోడ్డు భద్రత,యువత మత్తుపదార్థాల బారిన పడకుండా ఉండడం, తదితర సామాజిక అంశాలపై కూడా దృష్టి సాధించాలని తెలిపారు.అనంతరం రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ టి.కె.శ్రీదేవి మాట్లాడుతూ...నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లకు,కౌన్సిలర్లకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం



సంతోషమని,నూతన ప్రజాప్రతినిధులు ప్రజల్లో ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన తీసుకుని వెళ్లాలని,ప్రజల కోసం పనిచేయాలని,ప్రజాక్షేత్రంలో ఉండాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ...ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యచరణ ప్రణాళిక అమలులో భాగంగా క్షేత్ర స్థాయిలో కార్యక్రమాలను ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని,ప్రజలకు మంచి సేవలు అందించేందుకు నూతనంగా ఎన్నికైన చైర్మన్లు,కౌన్సిలర్లు దృష్టి సారించాలన్నారు.జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకు వెళ్ళేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు ప్రజల సమస్యలు తెలుస్తాయని,మున్సిపల్ చైర్మన్లు,కౌన్సిలర్లు, సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని,అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో మమేకమై ప్రజలకు సౌకర్యాలు, సేవలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఉగాదికి సామూహిక ఇందిరమ్మ గృహ ప్రవేశాల కార్యక్రమానికి చర్యలు తీసుకోవాలని,99రోజుల కార్యాచరణ ప్రణాళికను షెడ్యూల్ ప్రకారం ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు వారి శాఖల ద్వారా అమలు చేసే పలు ప్రభుత్వ పథకాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా,వీడియోల ద్వారా మున్సిపల్ కౌన్సిలర్లు,కార్పొరేటర్లకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆర్.కే.వి.ఐ కూరగాయల కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,మున్సిపల్ చైర్మన్లు కౌన్సిలర్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ కమిషనరేట్‌లో

# కేసుల దర్యాప్తులో స్పీడ్.. ప్రచారంలో వీక్!

### నేరాలు ఛేదిస్తున్నా దక్కని గుర్తింపు.. సమాచార లోపంతో 'పాసిపోతున్న' వార్తలు

**శేరిలింగంపల్లి మార్చి 12, (ప్రభాత ఉదయం)**



**ఒకప్పుడు సైబరాబాద్ కమిషనరేట్ అంటే నేరాల ఛేదనలో ఎంత వేగంగా ఉండేదో, ఆ వివరాలను ప్రజలకు చేరవేయడంలోనూ అంతే దూకుడుగా ఉండేది. కానీ ప్రస్తుతం అక్కడ పరిస్థితి తలకిందులైంది. కేసుల దర్యాప్తు యమస్పీడుగా సాగుతున్నా, వాటిని బాహ్య ప్రపంచానికి చెప్పుకోవడంలో మాత్రం కమిషనరేట్ వెనుకడుగు వేస్తోంది. ఫలితంగా క్రింది స్థాయి అధికారుల శ్రమ బూడిదలో పోసిన పన్నీరుగా మారుతోంది.ఏదైనా మేమే చెప్పాలి లేదా స్థానిక పోలీసులే ప్రకటించాలి అంటూ హుకుం జారీ. ఎంత సెన్సేషనల్ న్యూస్ అయిన నోరు విప్పని దర్యాప్తు అధికారులు. గతంలో ఏదైనా సంచలన కేసు ఛేదించినా, పాత నేరస్థులను పట్టుకున్నా వెంటనే ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్లు లేదా సంబంధిత విభాగాల అధిపతులు ఉత్సాహంగా పత్రికలకు సమాచారం అందించేవారు. తద్వారా పోలీసుల పనితీరుపై ప్రజల్లో నమ్మకం పెరిగేది. అయితే, ఇప్పుడు పరిస్థితి భిన్నంగా ఉంది.**

అధికారిక ఆంక్షలా లేక అనధికారిక హుక్కుమా అర్థం కాని పరిస్థితి నేడు సైబరాబాద్ లో నెలకొంది. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ఏ చిన్న విషయాన్ని కూడా బయటకు చెప్పకూడదని 'హుకుం' జారీ అయినట్లు తెలుస్తోంది.

**విలేకరులు వేసే ప్రశ్నలకు భయం**

కేవలం ఉన్నతాధికారుల ద్వారానే సమాచారం వెళ్లాలని, అది కూడా వారు అడిగిన ప్రశ్నలకు మాత్రమే సమాధానం చెప్పాలనే నిబంధనలు విచారణాధికారుల నోటికి తాళం వేస్తున్నాయి.

ఎస్ ఓ టి ( స్పెషల్ ఆపరేషన్ టీం ), సి సి ఎస్, సైబర్ క్రైమ్ శ్రమ ఒకరిది, పేరు మరొకరిది!

సైబరాబాద్ పరిధిలోని స్పెషల్ ఆపరేషన్ టీమ్, సి సి ఎస్, సైబర్ క్రైమ్ విభాగాలు అత్యంత క్లిష్టమైన కేసులను ఛేదిస్తున్నాయి. పగలు రాత్రి కష్టపడి నిందితులను పట్టుకొస్తున్నా, ఆ క్రెడిట్ మాత్రం క్షేత్రస్థాయి అధికారులకు దక్కడం లేదు.

"మేము ప్రాణాలకు తెగించి నిందితులను పట్టుకొస్తే, ఆ కేసును స్థానిక పోలీస్ స్టేషన్‌కు అప్పగించి చేతులు దులుపుకోవాల్సి వస్తోంది. మేము పట్టుకున్నామని చెప్పుకుంటే మెమోలు వస్తాయనే భయం వెంటాడుతోంది." ఒక ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో కష్టపడి నిందితులను అరెస్టు చేసి స్థానిక పోస్టులకు అప్పగిస్తే వారు పోలీస్ స్టేషన్లో కేసులు చూసుకోవడానికి టైం సరిపోక చేదించిన కేసుల గురించి విలేకరుల వివరించే సమయంలో లేక రెండు మూడు రోజులకు బయటకు రావడం లేదు. విలేకరులు సమాచారం తెలుసుకొని అడిగితేనే గాని బయటకు చెప్పడం లేదు.

**పాసిపోతున్న' వార్తలు కనుమరుగవుతున్న గుర్తింపు**

ఒకప్పుడు కేసు ఛేదించిన గంటల్లోనే టీవీల్లో బ్రేకింగ్ న్యూస్‌గా, మరుసటి రోజు పత్రికల్లో హెడ్ లైన్స్‌గా వచ్చే వార్తలు. ఇప్పుడు 2-3 రోజుల తర్వాత కూడా బయటకు రావడం లేదు. ఎస్ ఓ టి, సిసిఎస్ సైబర్ క్రైమ్ ప్రత్యేక బృందాలు పట్టుకున్న నిందితులను స్థానిక పోలీస్ స్టేషన్లకు అప్పగిస్తున్నారు. లా అండ్ ఆర్డర్ ఒత్తిడిలో ఉండే స్టేషన్ హౌస్ ఆఫీసర్లు కేసుల వివరాలను మీడియాకు పంపడంలో జాప్యం చేస్తున్నారు.

**విలువ లేని సమాచారం**

మూడు రోజుల క్రితం జరిగిన ఆపరేషన్ వివరాలు ఇవాళ పత్రికలకు అందిస్తే, అవి 'పాచిపోయిన' వార్తలుగానే మిగిలిపోతున్నాయి. దీంతో పోలీసుల అద్భుతమైన పనితీరు వెలుగులోకి రాకుండానే కనుమరుగవుతోంది.

మందలింపులు. చార్జ్ మెమోల భయం దర్యాప్తు వివరాలు పొరపాటున మీడియాకు తెలిసినా, సంబంధిత ఐఓలపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. ఈ "చార్జ్ మెమోల" సంస్కృతి వల్ల అధికారులు "మాకెందుకులే" అన్న ధోరణిలోకి వెళ్తున్నారు. తాము చేసిన పనికి గుర్తింపు లేకపోగా, అనవసరమైన విచారణలు ఎదుర్కోవాల్సి వస్తోందని వారు అంతర్గతంగా మధనపడుతున్నారు.

**ప్రజా సంబంధాల దెబ్బ**

పోలీసింగ్ అనేది కేవలం నేరాలను అదుపు చేయడమే కాదు, ప్రజల్లో భద్రతా భావాన్ని కల్పించడం కూడా. నేరస్థులు పోలీసులు పట్టుబడ్డారనే వార్త ప్రజలకు ధైర్యాన్ని ఇస్తుంది. వార్తలు రాకపోవడం వల్ల నేరస్థులకు భయం తగ్గే ప్రమాదం ఉంది. పోలీసుల మధ్య సమన్వయ లోపం మీడియా ద్వారా ప్రజలకు నెగటివ్ సంకేతాలను పంపుతోంది.

**సమన్వయం అవసరం**

సైబరాబాద్ పోలీసులు టెక్నాలజీని వాడటంలో నెంబర్ వన్ అనిపించుకుంటున్నారు. కానీ, సమాచార మార్పిడిలో మాత్రం పాతకాలం నాటి పద్ధతులను పాటిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, కేసుల ఛేదనలో కీలకంగా వ్యవహరించే అధికారులకు తగిన గుర్తింపునిస్తూ, సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసేలా పారదర్శకమైన విధానాన్ని తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.



## ప్రధానమంత్రి శ్రమ్

## యోగి మాన్ ధన్ యోజన పథకాన్ని

# సద్వినియోగం చేసుకోవాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 12(ప్రభాత ఉదయం)**

అసంఘటిత రంగంలో పనిచేసే వారికి సామాజిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి శ్రమ్ యోగి మాన్ ధన్ యోజన పథకాన్ని కేంద్ర అందుబాటులోకి తెచ్చింది అని గద్వాల కార్మిక శాఖ జిల్లా అధికారి ఆఫీసర్ వేణుగోపాల్ తెలిపారు. గురువారం గద్వాలలో భవన కార్మికులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమ కోసం అమలు చేస్తున్న పథకాలపై జిల్లా కార్మిక శాఖ,అమృతబిందు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి శ్రమ యోగి మందన్ యోజన (పీయం ఎస్వీయం) ద్వారా భవన నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్లు, హమాలీలు, వ్యవసాయ కూలీలు మరియు చేతివృత్తుల వారు ప్రమాదాల బారిన పడినప్పుడు వారి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోకుండా ఉండటానికి ఈ బీమా పథకాలు రక్షణ కవచంలా పనిచేస్తాయన్నారు. 18 నుంచి 40ఏళ్ల వారు అసం ఘటిత రంగంలో పనిచేసే కార్మికులు ఈ పథ కంలో నమోదు చేసుకోవాలన్నారు. 50:50 నిష్పత్తిలో చందాదారుడు ఎంత జమచేస్తే అంతే సమానంగా కేంద్ర ప్రభుత్వం జమచేస్తుంది అని, ప్రతి చందాదారుడు ఈ పథకం కింద 60 ఏళ్ల తర్వాత నెలకు రూ.3000 పెన్షన్ పొందుతారు అని తెలిపారు. 60 ఏళ్ల కంటే ముందే మరణిస్తే వారి భార్య లేదా భర్త ఈ పథకాన్ని కొనసాగించవచ్చు అని పేర్కొన్నారు. ఈ శ్రమ్ కార్డు కచ్చితంగా ఉండాలన్నారు. ఈపీఎఫ్ఓ ఎన్ పీ ఎస్, ఈఎస్ఐసీ లో సభ్యులుగా ఉంటే ఈ పథకంలో చేరడానికి అర్హత ఉండది అని తెలిపారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవడానికి ఎల్ఐసీ లేదా కామన్ సర్వీస్ సెంటర్స్ లేదా ఆన్ లైన్ లో అప్లై చేసుకోవచ్చు అని,ఈ పథకం కింద కు https: maandhan.in వెబ్‌సైట్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అమృతబిందు స్వచ్ఛంద సంస్థ సిబ్బంది షఫి, ఆంజనేయులు, కార్మికులు పాల్గొన్నారు.



# స్వయం పరిపాలన దినోత్సవం

**గద్వాల జిల్లా ప్రతినిధి, (ధరూర్), మార్చి 12(ప్రభాత ఉదయం)**

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే అనుకున్న లక్ష్యం సాధిస్తారని దరూర్ జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం ధరూర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. విద్యార్థులు ఒక రోజు కలెక్టర్, డీఈవో, ఎంఈవోలుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా చక్కటి పాఠశాలను బోధించారు. విద్యార్థుల వేషధారణ ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న ఎన్ఎస్ ఎస్ శిభిరాలు

**గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి12(ప్రభాత ఉదయం)**

గద్వాలలోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక వేసవి శిభిరాలో శుక్రవారం వెంకంపేట గ్రామంలో ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రభు త్వ స్కూల్ ఆవరణలో కౌన్సిలర్ చిన్న రాములు, హెచ్ఎం రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బి. జగన్ మోహన్ పాల్గొని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. భవిష్యత్తులో పర్యావరణాన్ని కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, వాలంటీర్లు పాల్గొన్నారు

# మాన్ హోల్ అంటే.. చెత్త బుట్ట కాదు..!

### మ్యాన్ హోళ్లలో నుంచి బ్లాంకెట్లు.. బెడ్ షీట్లు.. డీ-సిల్టింగ్ లో వెలితీత

### అవగాహనా కల్పించినా.. మారని తీరు, జల మండలికి తల నొప్పులు

### మ్యాన్ హోళ్లలో ఘన పదార్థాలు.. వ్యర్థాలను వేస్తున్న ప్రజలు





హైదరాబాద్, మార్చి 12(ప్రభాత ఉదయం)

జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ నం-21 పరిధిలో గత రెండు నెలలుగా మాధాపూర్ సర్కిల్, చందర్ నాయక్ తండా.. పరిసర ప్రాంతాలలో సీవరేజ్ ఓవర్ ఫ్లో ను అధికారులు అరికట్టారు. వివరాలలోకి వెళ్తే.. చందర్ నాయక్ తండా.. పరిసర ప్రాంతాలలో ప్రధాన సీవరేజ్ పైపులో ఏర్పడిన తీవ్ర చోకేజి కారణంగా మురుగు నీరు వెనక్కి రావడం (బ్యాక్ ఫ్లో).. రోడ్లపైకి మురుగు ప్రవహించడం వంటి సమస్యలు ఎదురయ్యాయి. దీనిపై సోషల్ మీడియా, జలమండలి మెట్రో కస్టమర్ కేర్ కు, స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి అనేక ఫిర్యాదులు అందాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు మాధాపూర్ సర్కిల్ బృందం గత మూడు రోజులుగా నిరంతరం శ్రమించి, హై ప్రెషర్ జెట్టింగ్ మెషిన్, టెలిస్కోపిక్ హైడ్రాలిక్ గ్రాబర్ యంత్రాలతో సహాయంతో ప్రధాన సీవరేజ్ పైపులో ఏర్పడిన సిల్ట్ ను బయటికి తీసి మురుగు నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చేశారు. ఇలా నగరంలో చాల ప్రాంతాల్లో తరుచూ సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫిర్యాదులు నమోదు కావడంతో అధికారులు డీ- సిల్టింగ్ పను చేపడుతున్నారు.. అయితే మ్యాన్ హోళ్లలో నుంచి బ్లాంకెట్లు.. బెడ్ షీట్లు, బట్టలు, ప్లాస్టిక్ వస్తువులు ఇతర ఘన పదార్థాలను వెలికితీస్తున్నారు. ఆ కారణంగా ఆ ప్రాంతంలో సీవరేజ్ ఓవర్ ఫ్లో అవుతున్నట్టు గుర్తించి.. వాస్తవానికి స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఇక్కడ డీ-సిల్టింగ్ పనులు నిర్వహించి సిల్ట్ అంతా తొలగించినా, కానీ మళ్లీ అందులో వ్యర్థాలు వేయడం వల్ల అది పేరుకుపోయి మళ్లీ ఓవర్ ఫ్లో కావడం సర్వసాధారణం అయింది.ప్రజల అవగాహన లేమితో ఇలా చేయడం వల్ల సమస్య మళ్లీ ఉత్పన్నమయింది. జనాల్లో అవగాహన, వారి నుంచి సరైన సహకారం లేకుంటే ఇలాంటి స్పెషల్ డ్రైవ్ లు ఎన్ని చేపట్టినా సమస్యలు వస్తూనే ఉంటాయి. ఇక నుంచి ఎవరైనా మ్యాన్ హోళ్లలో చెత్త, వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. జలమండలి చేపట్టిన స్పెషల్ డ్రైవ్ లో సీవరేజ్ పైపు లైన్లు, మ్యాన్ హోళ్లలో డీ-సిల్టింగ్ పనులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మ్యాన్ హోళ్ల నుంచి భారీగా వ్యర్థాలను (సిల్ట్) బయటికి తీశారు. ఎన్నో రోజుల నుంచి ఈ వ్యర్థాలు పేరుకుపోయాయి. దీంతో ఇవి మురుగు నీటి ప్రవాహానికి అడ్డుగా మారి మ్యాన్ హోళ్లు పొంగిపోతున్నాయి. ప్రజలు మ్యాన్ హోళ్లలో బ్లాంకెట్లు, బెడీషీట్లు, ప్లాస్టిక్ వస్తువులు, కవర్లు, వాటర్ బాటిళ్లు, ఘన పదార్థాలు లాంటి వ్యర్థాలు వేస్తున్నారు. ఒకానొక దశలో అయితే మ్యాన్ హోళ్ల నుంచి దిండ్లు, పరుపులు తీసిన ఘటనలూ ఉన్నాయి. ఇవన్నీ వేయడం వల్ల అందులో ప్రవహించే మురుగు నీరుకు ఆటంకం ఏర్పడుతుంది. అది సాఫీగా లేకపోవడంతో మ్యాన్ హోల్ మూతల నుంచి బయటికి వచ్చి ఓవర్ ఫ్లో అవుతుంది. ప్రజల అవగాహన లేమితో ఇలా చేయడం వల్ల ఓవర్ ఫ్లో సమస్యలు వస్తున్నాయి. అదే పౌరుల నుంచి సరైన భాగస్వామ్యం ఉంటే, ఓవర్ ఫ్లో సమస్యలు తగ్గుతాయి. ఇదే కాకుండా.. హోటళ్లు, కార్యాలయాలు, బేకరీలు, ఫుడ్ కోర్టులు, వాణిజ్య భవనాల యజమానులు, బహుళ అంతస్తు భవన సముదాయాల నిర్వాహకులు.. తమ సీవరేజ్ పైపు లైన్ ను నేరుగా జలమండలి సీవరేజ్ నెట్ వర్క్ కు అనుసంధానం చేయడంతో వాటి నుంచి వచ్చే ఆహార, వ్యర్థ పదార్థాలు మ్యాన్ హోళ్లలో చేరుతున్నాయి. సిల్ట్ ఛాంబర్లు నిర్మించుకోకపోవడం వల్ల కూడా ఈ సమస్య వస్తుంది. ఫలితంగా సీవరేజ్ పైపు లైన్లపై ఒత్తిడి పెరిగి అవి ఓవర్ ఫ్లో అవుతున్నాయి. పైన పేర్కొన్న వారంతా తమ ప్రాంతాల్లో సిల్ట్ ఛాంబర్లు ఏర్పాటు చేసుకుంటే.. ఘన వ్యర్థాలు అందులోనే ఆగి మ్యాన్ హోళ్లలోకి మురుగు నీరు మాత్రమే ప్రవహిస్తుంది. తద్వారా వాటిలో నుంచి వచ్చే వ్యర్థాలు మ్యాన్ హోళ్లలో కలవకుండా ఉంటాయి. ఫలితంగా మ్యాన్ హోళ్లలో మురుగు ప్రవాహం సాఫీగా సాగి, ఓవర్ ఫ్లో వంటి సమస్యలు తలెత్తవు. వారంతా సిల్ట్ ఛాంబర్లు నిర్మించుకోవాలని.. అర్హులైన వినియోగదారులందరూ సిల్ట్ ఛాంబర్లను నిర్మించుకోవాలని జల మండలి విజ్ఞప్తి చేస్తోంది.ప్రజలు బాధ్యతగా వ్యవహరించి మాన్ హోల్ లలో చెత్త వేయకుండా సహకరించాలి. ప్రజలే సహకరించకపోతే హైదరాబాద్ నగరాన్ని ఎవరు కాపాడతారు...?మన మహా నగరం మనందరిది.. కానీ కొంతమంది నిర్లక్ష్యంగా మాన్ హోల్ లలో చెత్త, ప్లాస్టిక్, నిర్మాణ అవశేషాలు వంటి ఘన వ్యర్థాలను వేస్తున్నారు. జలమండలి సిబ్బంది రాత్రింబవళ్ళు శ్రమించి ఈ సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ ప్రజల సహకారం లేకుండా నగరాన్ని శుభ్రంగా ఉంచడం సాధ్యం కాదు.

మాన్ హోల్ అంటే.. చెత్త బుట్ట కాదు..!
మన బాధ్యత.. మనమే గుర్తుంచుకుందాం..!!
మాన్ హోల్లలో చెత్త లేదా ఘన పదార్థాలు వేయకుండా జాగ్రత్త పడదాం..!!



## ఆశాల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యేకి వినతి

కూకట్ పల్లి, మార్చి 12 (ప్రభాత ఉదయం)

కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఆశాల తరపున కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆశలకు ఫిక్స్ వేతనం అందించేందుకు అసెంబ్లీలో మాట్లాడాలని ఆశాలు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందించారు. అనంతరం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఐలపురం రాజశేఖర్ మాట్లాడుతూ ఆశాలకు ఫిక్స్ వేతనం రూ.18000 ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆశాలకు హామీ ఇచ్చింది, హామీని నెరవేర్చాలని, ఆశలకు గ్రాడ్యుటీ రిటర్మెంట్ బెనిఫిట్ లు అవకాశాలు కల్పించాలని క్యాజువల్, మెడికల్ లీవ్లను మంజూరు చేయాలని ఆశల సమస్య పై కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడాలని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు డి అనిత, భాషమ్మ, సబియా, వినోద, సంతోష్ బాయ్, రాజేశ్వరి, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.



## టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కవ్వంపల్లి సత్యనారాయణ

### శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్

కూకట్ పల్లి, మార్చి 12 (ప్రభాత ఉదయం)

మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా పదవి స్వీకారం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ మాట్లాడుతూ చదువులో రాజకీయాల్లో రాణించి అకుంఠిత దీక్షతో ఈ స్థాయికి వచ్చారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభ్యున్నతికి విద్యే ప్రధాన మార్గం, అందరూ విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని, దేశంలో నెహ్రూ నుంచి రాహుల్ గాంధీ వరకు కాంగ్రెస్ పార్టీ మాత్రమే సామాజిక న్యాయాన్ని పాటిస్తూ, దేశ ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు, దళిత ఎమ్మెల్యేలు, మాజీ ఎస్సి విభాగం అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం అన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమని విజయవంతం చేశారు.



## శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు ఇండియన్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్‌లో ఘన విజయం

### విద్యార్థిని, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు కీర్తినివ్వాలి

### కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, మార్చి 12 (ప్రభాత ఉదయం)


శ్రీ చైతన్య స్కూల్, ఎస్పి నగర్ డి.ఎస్. బ్రాంచ్‌కు చెందిన విద్యార్థులు ఇండియన్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ పరీక్షలో విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పరీక్షలో అమల్ కిరణ్ సాహూ గ్రాండ్ ప్రైజ్‌గా ల్యాప్‌టాప్‌ను గెలుచుకోగా, భావికా, వరుణ్ మొదటి బహుమతిగా ట్యాబ్ లను సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని మర్యాదపూర్వకంగా కలుసుకుని, ఆయన చేతుల మీదుగా బహుమతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే విద్యార్థులను ఆశీర్వదిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కీర్తి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శివరామకృష్ణ, ఆర్ఐ పద్మజా, కోఆర్డినేటర్ మురళీకృష్ణ, ప్రిన్సిపల్ సుభాషిణి, డీన్ హరికృష్ణ, ఇన్‌చార్జ్ అరవింద్, శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## గోస్పెల్ గ్లోబల్ మినిస్ట్రీస్ 35వ వార్షికోత్సవం...నూతన సంవత్సర వేడుకలు

కూకట్ పల్లి, మార్చి 12 (ప్రభాత ఉదయం)

గోస్పెల్ గ్లోబల్ మినిస్ట్రీస్ వారి 36వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, అలాగే తెలంగాణ ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి అందిస్తున్న సహకారంతో గురువారం క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షల సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం బిషప్ ఆర్ ఏ పాల్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కూకట్ పల్లి ఇన్‌చార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే క్రిస్టియన్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలను పరస్పరం పంచుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, సభ్యులు సమాజంలో ఐక్యత, శాంతి, సోదరభావం పెంపొందించేందుకు ఇలాంటి సమావేశాలు ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో గాలి బాలాజీ, పుష్ప రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గంధం రాజు, దినేష్ కుమార్, శివ చౌదరి, సుజాత, వాణి, శైలజ, శ్రీకాంత్ పటేల్, పులి శివ గౌడ్, నాయుడు, మదన్ మోహన్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



### ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో

## ప్రజాప్రతినిధుల పాత్ర కీలకం..

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 12(ప్రభాత ఉదయం)

ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక కార్యక్రమాన్ని 99 రోజులపాటు దిగ్విజయం చేసేందుకు ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారం గ్రామంలోని వర్ధమాన ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై సర్పంచ్‌లకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి చేవెళ్ళ శాసనసభ్యులు కాలే యాదయ్యతో కలిసి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తగా సర్పంచులుగా ఎన్నికైన అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...కొత్తగా ఎన్నికైన మీరంతా మీ సమయాన్ని వృధా చేయకుండా గ్రామాభివృద్ధికి సమయాన్ని వెచ్చించాలని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అమలు చేసేలా ఎక్కడ ఎలాంటి వైరుధ్యాలు లేకుండా అధికారులు,ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పని చేస్తేనే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. 99 రోజుల పాటు పది అంశాలతో నిర్వహిస్తున్న కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 2న గ్రామసభలు,వార్డు సభలు నిర్వహించి ఇందులో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజాప్రతినిధులు కీలకంగా ఉండాల్సినందున వారికి సమగ్రంగా అవగాహన కల్పించేందుకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,ఏమైనా సందేహాలు ఉంటే మాస్టర్ ట్రైనర్స్,అధికారులు నివృతి చేస్తారన్నారు. 99 రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ...ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించి వారిని పథకాల అమలులో భాగస్వాములను చేసేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందజేసేందుకు తెలంగాణ ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సర్పంచులకు ఐడీ కార్డులను,99 రోజుల ప్రణాళిక బుక్స్ అందజేయడం జరిగింది. అనంతరం 99రోజుల కార్యాచరణ ప్రణాళికలోని 10ప్రధాన అంశాలను సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి,డిపిఓ సురేష్ మోహన్,జిల్లా అధికారులు,మండలాల అధికారులు,సర్పంచులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వనిత టీ స్టాల్ తరలింపును అడ్డుకున్న నాయకులు

## జనగామ జిల్లా కలెక్టర్ డ్వాక్రా మహిళల పట్ల తన వైఖరి మార్చుకోవాలి...

### నియంతలా వ్యవహరిస్తే జనగామ జిల్లా ప్రజలు చూస్తూ ఊరుకోరు....

### సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యుడు బూడిది గోపి, బిఆర్ఎస్ పట్టణ నాయకుడు ఎండి.సమద్

జనగామ జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 12 (ప్రభాత ఉదయం)

జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రెవిన్యూ మున్సిపల్ పోలీసు అధికారులను ఉపయోగిస్తూ పేద డ్వాక్రా గ్రూపు మహిళల పై తన వీర ప్రతాపాన్ని చూపిస్తూ ఇబ్బందులు పెడుతున్న తన వైఖరి మార్చుకోవాలని సిపిఎం పార్టీ జనగామ జిల్లా కమిటీ సభ్యుడు బూడిది గోపి, బిఆర్ఎస్ పట్టణ నాయకుడు ఎండి.సమద్ అన్నారు. గురువారం జనగామ జిల్లా కలెక్టరేట్ ముందు విజయ మిల్క్ పార్లర్, వనిత టీ స్టాళ్లను కొత్తగా వచ్చిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తొలగించడానికి చేస్తున్న చర్యలను సిపిఎం పార్టీ జనగామ జిల్లా కమిటీ సభ్యుడు బూడిది గోపి, బిఆర్ఎస్.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608